www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 13 డిసెంబర్ 2023
5
తూర్పుగోదావరి

కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - రాజమండ్రి

కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థినులకు కెరీర్ గైడెన్స్‌పై మంగళవారం అవగాహన కల్పించారు. అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవ కుమారి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే కెరీర్‌పై అవగాహన కలిగి ఉండాలని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థినులు చక్కటి ప్రణాళికతో ముందుకు వెళ్లకపోతే అనుకున్న గమ్యానికి చేరుకోలేరని, దాని కోసం ప్రత్యేక శిక్షణ విద్యార్థి దశ నుంచే కల్పించాలన్నారు. శ్రీధర్స్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ వారితో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, ఒకే సిలబస్‌తో 99 రకాల గవర్నమెంట్ జాబ్స్‌ను ఎలా శిక్షణ పొందాలో తెలియజేస్తారని శ్రద్ధగా అన్ని విషయాలు నేర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థితిలో నిలబడాలని ఆకాంక్షించారు.

సమస్యలపై అంగన్‌వాడీల సమరం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ వర్కర్లు హెల్పర్లు మంగళవారం నుంచి ప్రారంభించిన నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా చేపట్టారు. జిల్లావ్యాప్తంగా వర్కర్లు హెల్పర్లు బొమ్మూరులోని కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు. కార్యాలయం వద్దకు చేరుకొని పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఎన్నికల ముందు వైఎస్.జగన్ తెలంగాణ కంటే రూ.వెయ్యి అదనంగా ఇస్తానన్న వాగ్దానం అమలు చేయాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని, బీమా సౌకర్యం కల్పించాలని, లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం అందించాలని, ఫేస్ యాప్ రద్దు చేయాలని పెద్ద ఎత్తున నినదించారు. ఈ ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చిరుద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో జగన్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించే చిరుద్యోగులకు జగన్ ప్రభుత్వం చేసింది ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్రంలో స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.సుందర బాబు, బి.రాజులోవ, అంగన్‌వాడీ యూనియన్ గౌరవాధ్యక్షుడు ఎస్ఎస్.మూర్తి మాట్లాడుతూ నూతన విద్యా విధానం పేరుతో రాష్ట్రంలో అంగన్‌వాడీ సెంటర్లను కుదిస్తున్నారన్నారు. నాలుగున్నరేళ్లుగా అనేకమార్లు రాష్ట్ర ప్రభుత్వానికి అధికారులకి సమస్యలు విన్నవించుకున్నా ఫలితం లేదని ప్రభుత్వంతో తాడోపేడో తెలుసుకునేందుకు అంగన్వాడీలు సిద్ధమయ్యారని చెప్పారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాణిక్యాంబ, కె.బేబీరాణి మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదన్నారు. ఎంతటి పోరాటానికైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ ధర్నాకు ఎపి ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.అన్నామణి, ఎం.వెంకటలక్ష్మి, ఐద్వా జిల్లా అధ్యక్షులు జరీనా షరీఫ్, బి.సావిత్రి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.బేబీరాణి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, జిల్లా కార్యవర్గ సభ్యులు అన్నపూర్ణ, బి.మార్త, సునీత, శారద, రామలక్ష్మి, సుబ్బలక్ష్మి, దుర్గాంబ, తదితరులు పాల్గొన్నారు.

పెరవలి మండలానికి చెందిన అంగన్వాడీలు, ఆయాలు జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాకు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. దుర్గ, రామలక్ష్మి, శ్రీదుర్గ, కన్యాకుమారి, విజయ, పుణ్యవతి, జ్యోతి, నాగలక్ష్మి, రాణి, కృష్ణవేణి, విశాలి, సత్యార్ పాల్గొన్నారు.

ఉండ్రాజవరం కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు మండలానికి చెందిన 124 మంది అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు మంగళవారం తరలి వెళ్లారు. దీంతో మండలంలోని అంగన్వాడీ కేంద్రాలు తాత్కాలికంగా మూతపడ్డాయి.

ధర్నా శిబిరంలో పాల్గొన్న అంగన్‌వాడీలు

కలెక్టరేట్ వద్ద ధర్నాలో పాల్గొన్న అంగన్‌వాడీలు

త్వరలో అంతర్గత శాఖల క్రీడలు : కలెక్టర్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత తెలిపారు. మంగళవారం స్థానిక పుష్కరవనంలో జిల్లా అధికారుల కార్తీక వన మహోత్సవంలో కలెక్టర్ మాట్లాడారు. నిత్యం పని ఒత్తిడిలో ఉండే ఉద్యోగుల్లో మరింత ఉత్సాహాన్ని నింపే ప్రయత్నంలో భాగంగా నిర్వహించిన కార్తీక వన సమారాధనలో అధికారులు, అన్ని స్థాయిల్లోని సిబ్బంది పాల్గొని వారి ప్రతిభ కనబరిచిన తీరు ప్రశంసనీయం అన్నారు. తొలి నాళ్లలో కలెక్టరేట్ ఏర్పాటైన సమయంలో ఎదుర్కొన్న సవాళ్లను అధిగమించడం ద్వారా నేడు కలెక్టరేట్‌కు ఇతర జిల్లా స్థాయి కార్యాలయాలు ఒక రూపు తీసుకుని వచ్చినట్లు చెప్పారు. మరింతగా అధికారుల్లో స్ఫూర్తి నింపే ప్రయత్నంలో ఇటువంటి సామూహిక కలయికల వల్ల అంతా ఒకటే అనే భావన కలుగుతుందని కలెక్టర్ అన్నారు. క్రీడల నిర్వహణకు జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ నేతృత్వంలో కోర్ కమిటీ వేసి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు మాధవీలత పేర్కొన్నారు. పురుషులు, మహిళా విభాగాల్లో పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏయే క్రీడాంశాల్లో పోటీలు జరపాలో, ఏయే శాఖలను కలిపి బృందాలను ఏర్పాటు చేయాలో చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు విభాగం కూడా ఇందులో పాల్గొన్నాల్సి ఉందన్నారు. ఆద్యంతం క్రీడలను తిలకించిన కలెక్టర్ మాధవీలత క్రీడలను సిబ్బందిలోను ఉత్సాహాన్ని నింపి ప్రోత్సహించారు. కలెక్టర్, జెసి, మున్సిపల్ కమిషనర్, ఎస్‌పి క్రికెట్, స్టార్ గేమ్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్‌పి పి.జగదీష్, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, మునిసిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్, డిఆర్‌ఒ జి.నరసింహులు, ఆర్‌డిఒలు ఎ.చైత్ర వర్షిణి, కృష్ణ నాయక్, పర్యాటక శాఖ ఆర్‌డి వి.స్వామి నాయుడు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు పి.సువర్ణ, ఎం.భాను ప్రకాష్ పాల్గొన్నారు.

వనసమారాధనలో మాట్లాడుతున్న కలెక్టర్

లబ్ధిదారులకు లీజు పట్టాల పంపిణీ

ప్రజాశక్తి-పెరవలి

మండలంలోని కానూరు అగ్రహారంలో మంగళవారం లంక భూముల సాగు చేస్తున్న రైతులకు లీజు పట్టాలను ఎంఎల్ఎ జి.శ్రీనివాస్ నాయుడు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2013 నుంచి పరిష్కారం కాని సమస్యకు, వైఎస్.జగన్మోహన్ రెడ్డి కృషికి తీసుకువెళ్లి పరిష్కరించామన్నారు. ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసే విధానం బదులుగా, ఐదేళ్లకు రెన్యువల్ చేస్తూ పట్టాలు అందిస్తున్నామన్నారు. గోదావరి లంక భూముల్లో సాగు చేసే సన్న చిన్న కారు రైతులకు లీజు పట్టాలు రెన్యువల్ సమస్యను గత ప్రభుత్వ పట్టించుకోలేదన్నారు. కానూరు అగ్రహారంలో గోదావరి లంక భూముల్లో వ్యవసాయం చేసుకునే 69 మంది రైతులకు సి-క్లాస్ గోదావరి లంక భూముల లీజు పట్టాలను మంజూరు చేయించామన్నారు. నాలుగున్నరేళ్ల కాలంలో గ్రామంలో సుమారుగా రూ.5.41 కోట్లతో అభివృద్ధి పనులు వివిధ దశల్లో జరుగుతున్నాయన్నారు. సంక్షేమ కార్యక్రమాల నిమిత్తం సుమారు రూ.18.41 కోట్లను నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దాసం వెంకన్న, భావన మధు పూర్ణచంద్, బీర సత్యవేణి రాజ్, ఎంపిపి కె.సీతారామ్‌ప్రసాద్, రాష్ట్ర డైరెక్టర్ వీరమల్లు సత్యనారాయణ, పొట్టి రాంబాబు, తహశీల్దారు టి.రాజేశ్వరి, వ్యవసాయ అధికారి మేరీ కిరణ్, పంచాయతీ విస్తరణాధికారి సిహెచ్.వెంకటరమణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టాలు పంపిణీ చేస్తున్న ఎంఎల్‌ఎ శ్రీనివాస్

14, 15న కలెక్టరేట్ల వద్ద ఆశాల ధర్నా

ప్రజాశక్తి-చాగల్లు

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 14, 15న కలెక్టరేట్‌ల వద్ద 36 గంటలు ధర్నాను నిర్వహిస్తున్నట్టు ఎంపి ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.పోశమ్మ మంగళవారం ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఆశాలు జిల్లావ్యాప్తంగా పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్లకు వినతి పత్రాలు అందజేసి పోస్టర్స్ ఆవిష్కరించినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రూ.10 వేల గౌరవ వేతనం పేరుతో ప్రభుత్వ ఉద్యోగులని సంక్షేమ పథకాలకు కోతలు పెట్టిందన్నారు. 60 ఏళ్ల వయసు ముందుకు తీసుకొచ్చి ఎటువంటి రిటైర్మెంట్ బెనిఫిట్ కల్పించకుండా ఇంటికి పంపే పని చేసిందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ఆశ వర్కర్లపై తీవ్ర రాజకీయ వేధింపులకు, ఒత్తిళ్లకు గురి చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. 24 గంటలు ప్రజలకు సేవలు అందించడానికి నిత్యం అందుబాటులో ఉన్న ఆశ వర్కర్లకు కనీసం సెలవులు గాని పర్మిషన్లు మెటర్నటీ లీవులు గాని ఇవ్వడం లేదన్నారు. నిరంతరం సమావేశాల పేరుతో, మండల పిహెచ్‌సిలకు రప్పించడం చేస్తున్నారన్నారు. వేతనంలో సగం విధుల నిర్వహణకే ఖర్చవుతున్న పరిస్థితి ఉందన్నారు. సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్లు పెద్ద పోరాటానికి దిగుతారని హెచ్చరించారు.

సాయం అందిస్తున్న సర్పంచ్ తదితరులు

తుపాను బాధితులకు సాయం

ప్రజాశక్తి-గోపాలపురం

తుపాను బాధితులకు పరిహారం, నిత్యావసర వస్తువులు అందించినట్లు భీమోలు సర్పంచ్ అన్నెపు వెంకటలక్ష్మి తెలిపారు. మంగళవారం మండలంలోని భీమోలు గ్రామంలో ఇటీవల తుపాను కారణంగా భూలక్ష్మి ఇల్లు పడిపోవడంతో వారికి ప్రభుత్వం అందించిన తక్షణ సాయం రూ.పది వేలు, 25 కేజీలు బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ పామాయిల్ అందించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బండారు దొరబాబు, రాంపండు, విఆర్‌ఒ సూర్యారావు పాల్గొన్నారు.

జై గౌడ్ జిల్లా అధ్యక్షునిగా మారిశెట్టి సత్యనారాయణ

ప్రజాశక్తి-నిడదవోలు

జై గౌడ్ ఉద్యమం జిల్లా అధ్యక్షునిగా మారిశెట్టి వీరవెంకట సత్యనారాయణ గౌడ్ నియమితులయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు చిట్టిబొమ్మ కిషోర్, జాతీయ అధ్యక్షులు డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్, పర్సా ఏడుకొండలు గౌడ్, ఏలూరు జిల్లా అధ్యక్షులు పర్సా వీర్రాజు గౌడ్ పాల్గొన్నారు.

నూతన విధానంతో విద్యా వ్యవస్థ నాశనం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాష్ట్రంలో నూతన విద్యావిధానం తీసుకు వచ్చి విద్యా వ్యవస్థను నాశనం చేసారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ విమర్శించారు. ఫెడరేషన్ జిల్లా మహాసభ స్థానిక విక్రం హాల్లో మంగళవారం నిర్వహించారు. దీనిలో ఆయన మాట్లాడారు. అనేక ప్రాథమిక పాఠశాలలను మూసివేయడం విద్యను పేదవారికి అందకుండా చేయడమేనని చెప్పారు. పేద విద్యార్థులకు విద్యనందించాలి అంటే పాఠశాలలు ఇంకా కొత్తవి పెట్టాలి గానీ ఉన్నవి మూసేయ్యడం పేద విద్యార్థులను చదువుకు దూరం చేయడమేనన్నారు. జిఒ నెంబర్ 77ను రద్దు చేసి పీజీ విద్యార్థులకు స్కాలర్షిప్ ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న అమ్మఒడి, వసతీ దీవెన వెంటనే విడుదల చేయాలని, ఇంజినీరింగ్ విద్యార్థులకు ఫుల్ టైమ్ ఫీజ్ రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కందుకూరి విద్యాసంస్థలను ప్రభుత్వ పరం చేయడం కోసం ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వం చేసిన కృషి ఎంతో అభినందనీయమైందన్నారు. అనంతరం నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా వై.భాస్కర్, కార్యదర్శిగా ఎన్.రాజాను, సహాయక కార్యదర్శిగా ఎం.జోసెఫ్ ఉపాధ్యక్షునిగా వి.రాంబాబు, కె.జ్యోతి జిల్లా కమిటీ సభ్యులుగా మువిల, మరియా, మహేష్, సురేష్, కనక, క్రాంతి, దుర్గ, వాసు ఎన్నికయ్యారు.

నూతనంగా ఎన్నికైన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ

దివాన్ చెరువు కూడలిలో నమూనా ఇవిఎం

ప్రజాశక్తి-రాజానగరం

నియోజక వర్గం పరిధిలో దివాన్ చెరువు వద్ద నమూనా ఇవిఎం స్క్రీన్‌ను కలెక్టర్ కె.మాధవీలత మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగ ద్వారా మనకు ఓటు హక్కు కల్పించారన్నారు. 18 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఓటరుగా నమోదు కావాల్సి ఉందన్నారు. ఓటు హక్కు కలిగిన వారు తప్పనసరిగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. మనలను పాలించే ప్రజా ప్రతినిధిని ఎన్నుకునే అవకాశం మనకు ఉందన్నారు. ఓటురుగా నువ్వు ఉంటే దేశం నీ వెంటే అనే నినాదంతో స్వీప్ అవగాహన కార్యక్రమంలో భాగంగా నమూనా ఇవిఎంను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. కలెక్టర్ వెంట రాజానగరం నియోజకవర్గ ఇఆర్‌ఒ, రాజమండ్రి ఆర్‌డిఒ ఎ.చైత్ర వర్షిణి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నమూనా ఇవిఎం వద్ద కలెక్టర్, అధికారులు

18వ తేదీ వరకూ పంట నష్టం సర్వే

ప్రజాశక్తి-తాళ్లపూడి

మండల పరిధిలో సుమారు 89 హెక్టార్లలో వివిధ రకాల పంటలు రనీట మునిగినట్లుగా ప్రాథమిక సర్వేలో గుర్తించినట్టు వ్యవసాయ శాఖ అధికారి రుచిత తెలిపారు. వరి 582, మొక్కజొన్న 138, మినుము 86, పొగాకు 93 హెక్టార్లలో పంటల కు నష్టం జరిగిందని ఆమె తెలిపారు. నీట మునిగిన పంట నష్టం వివరాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 18వ తేదీ వరకు నిర్వహిస్తామని రుచిత తెలిపారు.

ఉత్తమ సేవా అవార్డు అందుకుంటున్న కాశీ విశ్వనాథం

కాశీ విశ్వనాథ్‌కు ఉత్తమ పురస్కారం

ప్రజాశక్తి- గోకవరం

మండల కేంద్రమైన గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య మిత్ర దాసరి కాశీ విశ్వనాథం ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. సోమవారం రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విశ్వనాథకు ఉత్తమ సేవా అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో వచ్చే రోగుల వివరాలను తెలుసుకొని వారికి ఆరోగ్యశ్రీ ద్వారా సేవలు అందించేందుకు ఆరోగ్య మిత్రలు కృషి చేయవలసి ఉందన్నారు. ఉత్తమ సేవలు అందిస్తున్న ఆరోగ్య మిత్రులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అవార్డులతోపాటు నగదు ప్రోత్సాహం కూడా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్, ఆసుపత్రి కో ఆర్డినేటర్ డాక్టర్ ప్రియాంక, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ వైస్ ప్రెసిడెంట్‌గా భాస్కరం

ప్రజాశక్తి - నిడదవోలు

నిడదవోలు వాసవి క్లబ్ సీనియర్ సభ్యుడు మడిపల్లి భాస్కరం సీనియర్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆదివారం విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆర్.రవిచంద్రన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. దీంతో భాస్కరానికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులందరూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానేపల్లి వెంకట రమణ, ఆలమూరి రాజశేఖర్, జయవరపు లక్ష్మి, కోట శివ రామకృష్ణ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు అండగా టిడిపి

ప్రజాశక్తి- గోకవరం

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ తలపెట్టిన సమ్మెకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని పార్టీ ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి గునిపే భరత్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అంగన్వాడీలకు ఇచ్చిన హామీ నెరవేర్చలేని జగన్, వైసిపి ప్రభుత్వంలో అంగన్‌వాడీలకు విలువ లేదన్నారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు మాత్రమే అంగన్‌వాడీలకు పూర్తి న్యాయం చేశాని చెప్పారు.

పలుచోట్ల వన సమారాధనలు

ప్రజాశక్తి-తాళ్లపూడి

కార్తీక మాస ముగింపు సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో దేవాలయాల వద్ద మంగళవారం భారీ స్థాయిలో వన సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా వేగేశ్వరపురం గోదావరి గట్టు లోపల ఉన్న భక్తాంజనేయ స్వామి ఆలయం వద్ద ఐదు వేల మంది, తాళ్లపూడిలోని పుష్కర్ ఘాటు వద్ద గల గౌతమేశ్వర ఆలయం వద్ద మూడు వేల మంది, గీతాభవనం వద్ద ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ప్రక్కిలంక బక్తాంజనేయ స్వామి ఆలయం వద్ద 500 మంది మన సమారాధనలో పాల్గొన్నారు.

ఘనంగా గెడ్డం శివ పుట్టినరోజు

ప్రజాశక్తి-కడియం

రక్తదాత, స్వచ్ఛంద సేవకుడు, చిరుసేవాసమితి అధ్యక్షుడు గెడ్డం శివ పుట్టినరోజు సందర్భంగా శివ మిత్రబందం సభ్యులు మంగళవారం పలుసేవాకార్యక్రమాలు నిర్వహించారు. రాజమహేంద్రవరంలోని ధన్వంతరీ బ్లడ్ బ్యాంక్‌లో అధికసంఖ్యలో యువకులు పాల్గొని రక్తదానం చేశారు. క్రమం తప్పక ఏటా పుట్టినరోజునే కాక అవసరమైన పలు సందర్భాల్లో బ్లడ్ బ్యాంక్‌కు సహకరిస్తూ, రక్తదాతలను సమాకురుస్తున్న గెడ్డం శివ అభినందనీయులని ప్రశంసించారు.

కార్టూ'నిజం'



ఘనంగా వెయిట్ లిఫ్టింగ్ పోటీల ముగింపు

ప్రజాశక్తి-రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీలో నాలుగు రోజుల పాటు జరిగిన సౌత్ అండ్ వెస్ట్ ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. మంగళవారం ఉదయం మెన్ 96,102, 109, 109o కేజీల కేటగిరీలో వెయిట్ లిఫ్టింగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో మెన్స్ విభాగం నుండి 96 కేజీ కేటగిరిలో జైన్ యూనివర్సిటీ అలోక్ యాదవ్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎ.కోమల్ కార్తీక్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎం.అశోక్ మొదటి మూడు స్థానాల్లో విజేతలుగా నిలిచి బంగారు, వెండి, కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. 102 కేజీ కేటగిరీలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ జె.మధుబాబు, కర్నాటక్ యూనివర్సిటీ ఎన్.నింగనగౌడ్, తిరువళ్లూరు యూనివర్సిటీ ఎం.రాకేష్ మొదటి మూడు స్థానాల్లో విజేతలుగా నిలిచారు. 109 మంగళూరు యూనివర్సిటీ ప్రత్యూష్, రాజస్థాన్ యూనివర్సిటీ దేవేంద్రసింగ్, కవియిత్రి బహినాబాయి చౌదరి యూనివర్సిటీ భోయ్ విష్ణు కైలాస్ తొలి మూడు స్థానాల్లో విజేతలుగా నిలిచారు. 109 కేజీ కేటగిరిలో జై నారాయణ్ వ్యాస్ యూనివర్సిటీ వినోద్ లకాని, జైన్ యూనివర్సిటీ కుశాల్ గౌడ్, పాండిచ్చేరి యూనివర్సిటీ జి.యోగేష్ మొదటి మూడు స్థానాలలో నిలిచి బంగారు వెండి కాంస్య పతకాలను సాధించారు. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా విసి ఆచార్య కె.పద్మరాజు హాజరయ్యారు. క్రీడాస్ఫూర్తితో వివిధ రాష్ట్రాల నుండి హాజరైన మెన్ అండ్ ఉమెన్ లిఫ్టర్స్ తమ ప్రతిభను కనపరిచారని తెలిపారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ చరిత్రలో ఈ జాతీయ క్రీడాపోటీలు మైలు రాయిగా నిలుస్తాయన్నారు. పోటీలను విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన విశ్వవిద్యాలయ సిబ్బందికి, సహకారులకు అభినందనలు తెలిపారు. దేశంలోని సౌత్ అండ్ వెస్ట్ రాష్ట్రాల వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులకు ఆదికవి నన్నయ యూనివర్సిటీ వేదిక కావడం హర్షణీయమన్నారు. కేటగిరీలవారీగా ప్రతిభ కనపరచిన బెస్ట్ లిఫ్టర్స్‌కు ట్రోఫీలను అందజేసారు. మెన్ బెస్ట్ లిఫ్టర్‌గా ఆకాష్ శీనివాస్ గౌడ్ నాందేడ్ యూనివర్సిటీ, ఉమెన్ బెస్ట్ లిఫ్టర్ ఆదికవి నన్నయ యూనివర్సిటీ బి.రాజేశ్వరి ట్రోఫీలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఎఐయు అబ్జర్వర్ మజర్ ఉల్ ఖమర్, జిఎస్ఎల్ అధినేత గన్ని భాస్కరరావు, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ ఎన్.సుగుణ, వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బడేటి వెంకటరామయ్య, జెఎన్‌టియుకె పీడీ జి.శ్యామ్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుబ్బారావు, ప్రోగ్రామ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బి.రామ్‌గోపాల్, వెయిట్ లిఫ్టింగ్ అడ్వైజరీ మెంబర్ పివివిఎస్.దొరబాబు పాల్గొన్నారు.

ట్రోఫీతో విజేతలు

సాయం అందిస్తున్న చందన నాగేశ్వర్

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

బొమ్మూరు రాఘవేంద్ర నగర్‌లో వాసంశెట్టి విజయలక్ష్మి ఇల్లు దగ్ధం కావడంతో వైసిపి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ మంగళవారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. రూ.10 వేల ఆర్థిక సాయం చేశారు. నిత్యవసర సరుకులు 25 కేజీల బియ్యం, కందిపప్పు, పంచదార ఇచ్చారు. ప్రభుత్వపరంగా బాధితులను ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి కన్వీనర్లు మత్స్యేటి శివ, సద్గుణ రామారెడ్డి, త్యాగరాజు, చెల్లయమ్మ, ముద్దాల అను, టివి.రమణ, సుబ్బారెడ్డి, శేఖర్, సోమన శ్రీను, కాకులపాటి కుమార్, నాగులపల్లి ఆశ, సాంస్కృతిక విభాగం రీజనల్ కో ఆర్డినేటర్ కోటిపల్లి రవి, దుర్గ, పాపికొండ అనిల్, తహశీల్దారు పైడి చిన్నారావు, ఎండిఒ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో అరటికాయల వ్యాపారి మృతి

ప్రజాశక్తి-పిఠాపురం

మండలంలోని కందరాడ గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అరటికాయలు వ్యాపారి మృతి చెందాడు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం...సామర్లకోట నుంచి పిఠాపురం వైపు వస్తున్న ఆటోను వెనక నుంచి వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టింది. దీంతో ప్రమాదానికి గురియైన ఆటో మోటార్ సైకిల్‌ను ఢీకొట్టింది. ఆ మోటార్ బైక్ సైకిల్‌పై వెళ్తున్న అరటి పళ్ళు వ్యాపారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కొత్త కందరాడ గ్రామానికి చెందిన వి అర్జున్ రావు, విరవ గ్రామానికి చెందిన ఎస్ అంజయ్య, పి వేమవరం గ్రామం చెందిన వై పశువులరావు మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. దాంతో వారిని ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన వి.అర్జున్ రావు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. పిఠాపురం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మిత్రుడే హంతకుడు

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని జగ్గయ్యచెరువు కాలనీలో ఎన్.లక్ష్మణరావు అలియాస్ రాంబాబు అనే వ్యక్తి మృతి కేసును పిఠాపురం పోలీసులు చేదించారు. సెల్‌ఫోన్ కాల్ డేటా ఆధారంగా అతని మిత్రుడే హంతకుడని తెలిపారు. ఈ మేరకు పోలీసులు మంగళవారం ఓ ప్రకటనను విడుదల చేశారు. ఈ నెల ఒకటో తేదీన ఎన్.లక్ష్మణరావు అలియాస్ రాంబాబు స్థానిక జగ్గయ్య చెరువు మెయిన్ రోడ్ వద్ద గల సాయిబాబా గుడి వద్ద తన నివాసంలో నుదిటి మీద, తల వెనుక బలమైన ఆయుధంతో కొట్టిన గాయాలతో మృతి చెందాడు. మృతుడు అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. చనిపోయిన వ్యక్తి యొక్క సెల్ ఫోన్, మోటార్ సైకిలు కనిపించకపోవడంతో ఆ కోణంలో పోలీసులు దర్యాప్తు చేశారు. చనిపోయిన వ్యక్తి కాల్ డిటైల్స్ ద్వారా మంగళవారం ముద్దాయి సాయిని భీమ్‌నగర్ జంక్షన్ వద్ద పిఠాపురం సిఐ జి.శ్రీనివాసు అరెస్టు చేశారు. ముద్దాయి వి.సాయి మృతి చెందిన రాంబాబు ఇద్దరు కలిసి సుమారు 3 సంవత్సరాల క్రితం జగ్గయ్య చెరువు వద్ద పెట్టిన షాప్‌ను మూసివేశారు. అయితే ఆ షాప్‌లో వస్తువులను హత్యకు గురియైన రాంబాబు తీసుకుపోయాడు. అలాగే భర్త చనిపోయి సాయి దగ్గర ఉంటున్న తన చెల్లి పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తున్నాడనే కసితో రాంబాబును సుత్తితో కొట్టి, చాకుతో పీక కోసి హత్య చేసిన అనంతరం సెల్‌ఫోన్‌తోపాటు, మోటార్ సైకిల్‌ను ఎత్తికుపోయినట్లు గుర్తించి సాయిని అరెస్టు చేశారు.

బైకును ఢీకొన్న లారీ

బైకు లారీ ఢీకొని ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-చాగల్లు

బైకు లారీ ఢీకొని ఇద్దరు వ్యక్తులకు గాయాయ్యాయి. స్థానికులు తెలిపిన ప్రకారం పంగిడి నుంచి బైకుపై చాగల్లు వస్తున్న ఇద్దరు వ్యక్తులను లారీ ఢీ కొట్టింది. ఇద్దరు వ్యక్తులకు గాయాలు కావడం స్థానికులు 108 ద్వారా రాజమండ్రి ప్రభుత్వాసుపత్రి తరలించారు. కొవ్వూరు మండల శివారున త్రివేణి గ్లాస్‌లో వీరు పనిచేస్తూ చాగల్లు భోజనానికి వస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. గాయాలైన గుత్తుల విజయ రాజు అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం, పులిదిండి వరప్రసాద్ అయినవిల్లి మండలం ముక్కామల గ్రామానికి చెందిన వారుగా తెలిసిది.

అక్రమ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు

3.5 టన్నుల పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి -మండపేట

మండలంలోని కేశవరం గ్రామంలోని ఒక ఇంట్లో నిలువ ఉంచిన 3.5 టన్నుల పిడిఎస్ బియ్యాన్ని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. వారికి అందిన సమాచారం మేరకు తనిఖీలు చేపట్టి 70 మూటల బియ్యంతోపాటు ఒక ఎలక్ట్రానిక్ కాటాను స్వాధీనం చేసుకున్నారు. వీటివిలువ రూ.1,45,080 వుంటుందని అక్రమంగా బియ్యం నిల్వ చేసిన కసింశెట్టి ఈశ్వరరావుపై కేసు నమోదు చేసినట్లు ఎంఎస్ఒ ఒ.సుబ్బరాజు తెలిపారు.

విద్యుత్ వైర్లు తగిలి మహిళ మృతి

ప్రజాశక్తి-మండపేట

విద్యుత్ వైర్లు తగిలి మహిళ మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలోని తాపేశ్వరం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామంలోని బుల్లబ్బాయి నగర్‌కు చెందిన త్రిశూల దేవి (28) రోజువారి కార్యక్రమంలో భాగంగా మేడపైకి దుస్తులు ఆరవేసేందుకు వెళ్ళింది. దుస్తులు ఆరేస్తున్న నేపథ్యంలో విద్యుత్ వైర్లు తగలడంతో విద్యుత్ షాక్‌తో అక్కడ అక్కడే పడిపోయి మృతి చెందింది. పట్టణ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలుండగా ఇటీవల కాలంలో భర్త చనిపోయాడు.

తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులు

మండల పరిషత్‌లో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్ల మండల పరిషత్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. గతంలో ఇక్కడ ఎంపిడిఒగా పని చేసిన కె.వాణి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ప్రసాద్‌పై వచ్చిన ఫిర్యాదులపై తనిఖీలు నిర్వహించి పలు రికార్డులను పరిశీలించారు. 2019 సార్వత్రిక ఎన్నికల వరకు ఇక్కడ పని చేసిన వాణి మండల పరిషత్ జనరల్ ఫండ్స్‌లో అవకతవకలకు పాల్పడ్డారని పెనుగొండ గ్రామానికి చెందిన నల్లి రాజేష్ గతంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో విజిలెన్స్ డిఎస్‌పి ముత్యాల నాయుడు ఆధ్వర్యంలో పలువురు విజిలెన్స్ అధికారులు మండల పరిషత్ కార్యాలయానికి చేరుకొని రికార్డులను క్షుణంగా పరిశీలించారు. నిధుల స్వాహా చేశారని అభియోగం ఎదుర్కొంటున్న అధికారి వాణి విచారణకు గైర్హాజర్ కావడంతో విజిలెన్స్ అధికారులు మండల పరిషత్ కార్యాలయంలో అందుబాటులో ఉన్న రికార్డులను, బ్యాంక్ అకౌంట్‌లను పరిశీలించారు. ఈ విషయంపై మీడియాతో మాట్లాడటానికి విజిలెన్స్ అధికారులు నిరాకరించారు. విచారణ పూర్తయిన తర్వాత విజిలెన్స్ ఉన్నతాధికారులు పూర్తి వివరాలు వెల్లడిస్తారని వారు తెలిపారు. గతంలో ఓసారి ఇదే తరహా తనిఖీలు నిర్వహించిన సమయంలో సంబంధిత ఎంపిడిఒ గైర్హాజరయ్యారు.



పట్టాదారులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ

పట్టాదారులకు న్యాయం చేస్తాం

ప్రజాశక్తి-గోపాలపురం

పట్టాదారులకు న్యాయం జరిగేలా తమ వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, నియోజకవర్గ పరిశీలకులు గన్నమని వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని బీమోలు పట్టాదారులు రెండో రోజు తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. వారితో ఎంఎల్ఎ తలారి వెంకట్రావు, నియోజకవర్గ పరిశీలకులు గన్నమని వెంకటేశ్వరరావు మాట్లాడారు. దళిత సంఘాల నాయకులు, పట్టాదారులు వారి ఆవేదన తెలిపారు. భీమోలు గ్రామంలోని సుమారు 346 ఎకరాల ల్యాండ్ సీలింగ్ భూములను నిరుపేదలకు పట్టాలు అందించారని అన్నారు. కొంతమంది భూస్వాములు కౌలుదారులను బినామీలుగా సృష్టించారని తెలిపారు. అప్పటినుంచి కోర్టులో ఉందనిచ, అప్పటి రెవెన్యూ అధికారులు మాత్రం పట్టాదారులకు వ్యతిరేకంగా ఉండి అన్యాయం చేశారని అన్నారు. తమపై అన్యాయంగా కేసులు పెడుతున్నారని వాపోయారు. దీనిపై సిఎం దృష్టికి తీసుకువెళ్లి విచారణ చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు సాలి వేణు, కొడవటి బుజ్జిబాబు, పట్టాదారులు కాకులపాటి వెంకట్రావు, కాకులపాటి శ్రీను, పట్టాదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి-కడియం

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కడియం ఉపసర్పంచ్ వెలుగుబంటి నాని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన కడియం ఆవ ప్రాంత వరిపంట పొలాలను, టిడిపి, జనసేన పార్టీ నాయకులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వెలుగుబంటి నాని మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల సుమారుగా 75 ఎకరాల్లో పంటచేలు ఇంకా నీటిలోనే నానుతున్నాయని, ధాన్యం మొలకలు వచ్చి ఎందుకూ పనికి రాకుండా పోయిందన్నారు. ఇటువంటి దయనీయ పరిస్థితిలో రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆవలో ఉన్న కాలువల్లో నీరు బయటకు పోయే మార్గం లేదని, దీనివల్ల ఇబ్బందులను రైతులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అధికారులు ఇప్పటికైనా దృష్టి సారించి నీరు బయటకు పోయే మార్గం ఆలోచించి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

ఓటు నమోదుకు 1471 దరఖాస్తులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో ఓటర్ జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా కొత్తగా ఓటు నమోదుకు 1471 దరఖాస్తులు వచ్చాయని ఇఆర్ఒ జె.సీతారామారావు తెలిపారు. మంగళవారం ఆర్‌డిఒ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన, మరణించిన వారికి సంబంధించి 1343 దరఖాస్తులు, మార్పులు, సవరణలకు సంబంధించి 757 దరఖాస్తులు వచ్చాయన్నారు. గత వారంలో వచ్చిన చేర్పులు, తొలగింపులు, క్లైమ్‌లు, దిద్దుబాట్లకు సంబంధించిన దరఖాస్తుల జాబితా, క్రైమ్‌లు ఆన్‌లైన్ చేసి వాటిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.

ఆరోగ్య సేవలు అందరికీ అందాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ఆరోగ్య సేవలు అందక చాలామంది అనారోగ్యంతో రాజీ పడాల్సి వస్తుందని అలా కాకుండా వైద్య సేవలు అందరికీ అందుబాటులో ఉండాలని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ దినోత్సవం పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సామాజికంగా, ఆర్థికంగా ఆరోగ్య సంరక్షణ అందించడంలో నెలకున్న అసమానతలను తొలగించడమే లక్ష్యంగా 2017 డిసెంబర్ 12న ప్రతి ఏటా ప్రపంచ సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య సేవలను ఆస్వాదించ గలిగితేనే ప్రపంచ జీవించడానికి ఆరోగ్యవంతమైన ప్రదేశం అవుతుందని అన్నారు. వైద్య సేవలు అందరికీ అందుబాటులో ఉండే ప్రపంచాన్ని మనమంతా సష్టించగలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, డాక్టర్ శిరీష, రాజా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కులపై అవగాహన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

మానవ హక్కులపై అందరికీ అవగాహన ఉండాలనిజిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ కె.ప్రత్యూష కుమారి చెప్పారు. లాలాచెరువు సమీపంలోని చేంజెస్ ఎన్‌జిఒ కార్యాలయం వద్ద 'ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్ల సంక్షేమం, మానవ హక్కుల'పై న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడారు. ట్రాన్స్ జెండర్ల హక్కులు గురించి వివరించారు. ట్రాన్స్ జెండర్లు, సెక్స్ వర్కర్ల సాధికారత కోసం అందుబాటులో ఉన్న వివిధ సంక్షేమ పథకాల గురించి ఖచ్చితంగా అవగాహన ఉండాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పథకాల లబ్ధిని పొందాలని అన్నారు. సెక్స్ వర్కర్లు, హెచ్ఐవి సోకిన వ్యక్తుల విషయంలో సుప్రీంకోర్టు వెలువరించిన ప్రముఖ తీర్పుల ద్వారా ఇచ్చిన ఆదేశాల గురించి వివరించారు. హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణ, నియంత్రణ చట్టం గురించి వివరించారు. ఎవ్వరికీ స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం నిరాకరించబడరాదన్నారు. ఎవరికి ఎలాంటి న్యాయ సమస్యలు, సందేహాలు ఉన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. ఈ సదస్సులో డాక్టర్ ఎన్.వసుంధర, ఎఆర్‌టి సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యుటి.కిరణ్, రాజమహేంద్రవరం దిశ పోలీస్ సిఐ రమణమ్మ, చేంజెస్ ఎన్‌జిఒ కార్యదర్శి జి.రాంబాబు పాల్గొన్నారు.

పంట నష్టంపై సర్వే ప్రారంభం

ప్రజాశక్తి-పెరవలి

మండలంలో అన్ని గ్రామాల్లో పంట నష్టంపై సర్వే ప్రారంభించినట్లు కొవ్వూరు ఆర్టికల్చర్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపారు. పంట నష్టం సర్వే 18వ తేదీ వరకూ సర్వే చేస్తారని తెలిపారు. 24వ తేదీ నుంచి మూడు రోజులు ఆయా గ్రామాల పరిధిలో రైతు భరోసా కేంద్రాల్లో లిస్టులు పెడతామని ఆయన తెలిపారు తుపాను ప్రభావం ఈదురు గాలులకు ఖండవల్లి, ముక్కామల గ్రామాల్లో ఎక్కువ శాతం పంట నష్టం ఉందన్నారు. తుపాను ప్రభావంతో ఈదురు గాలులు భారీ వర్షాలకు పడిపోయి నీట మునిగి వరి చేలను పరిశీలించి పంట నష్ట సర్వే సోమవారం నుంచి ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారి మేరీ కిరణ్ తెలిపారు.

పేదలందరికీ అందిన సంక్షేమం

ప్రజాశక్తి- గోకవరం

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందాలయిన పలువురు వైసిపి నాయకులు అన్నారు. వెదురుపాకలో సర్పంచ్ దాసరి సింగారమ్మ ఆధ్వర్యంలో మంగళవారం వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు, గోకవరం మండలం సచివాలయాల కన్వీనర్ దాసర రమేష్, వైసిపి నాయకులు సుంకర వీరబాబు, వైసిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర వరసాల ప్రసాద్, మండల కన్వీనర్ పాటి రాంబాబు పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం సంక్షేమ అభివద్ధి లబ్ధిని తెలిపే డిజిటల్ డిసిప్లే బోర్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దాసరి రామకృష్ణ, దాసరి నాగ విష్ణు, ఆకుల సుబ్రహ్మణ్యం, కర్రి సూరారెడ్డి, నరాలశెట్టి నరసయ్య, కర్రి శివరామకృష్ణ, మందపాటి సతీష్, ఎంపిడిఒ కె.పద్మజ్యోతి, ఇఒపిఆర్‌డి రాజేశ్వరరావు పాల్గొన్నారు.

పాడైన పొగాకును చూపుతున్న రైతు

రైతు కంట కన్నీరు మిగిల్చిన తుపాను

ప్రజాశక్తి - గోపాలపురం

పొగాకు రైతులకు శాపంగా మారి తుపాను కన్నీళ్లు మిగిల్చిందని అప్పులు మిగిలాయని రైతన్నలు వాపోయారు. గతేడాది పొగాకు పంటకు గిట్టుబాటు ధర లభించడంతో పలువురు పొగాకు చేసేందుకు ఉన్నదంతా ఊర్చి కౌలు పొలాలు, అద్దె బ్యారన్‌లు ముందుగానే వాటికి కౌలు చెల్లించి పంట సాగు చేస్తున్న తరుణంలో రైతులపై తుపాను రూపంలో పిడుగు పడింది. వందలాది ఎకరాలు పంటలు దెబ్బతిని రైతన్నలకు కన్నీరు మిగిల్చింది. గోపాలపురం పెద్దగూడెం గ్రామానికి చెందిన నిరుపేద రైతు తానేటి రాజు కౌలుకు నాలుగు ఎకరాలు భూమి, బేరన్‌కు అద్దెకు తీసుకుని వాటికి రూ.2.50 లక్షలు కౌలు ముందుగానే చెల్లించాడు. పొగాకు సాగుకు ఇప్పటివరకు అయినా పెట్టుబడి రూ.రెండు లక్షలు ఖర్చు చేయగా మొత్తం రూ.4.50 లక్షలు ఇప్పటివరకు ఖర్చు అయినట్టు తెలిపాడు. గోపాలపురం పరిధిలో 4050 హెక్టార్లో పొగాకు పంటలు వేశారు. మరో నెల రోజుల్లో పొగాకు రెలుపులు మొదటి దశ ప్రారంభం అవుతుందని పలువురు రైతులు తెలిపారు. ఎకరానికి సుమారు రూ.150 లక్షలు ఖర్చు పెట్టారు. వర్షాల తర్వాత మరో రూ.20 వేలు పెట్టుబడి పెట్టారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో వందలాది ఎకరాలు తోటను దున్నే పనిలో రైతన్నలు ఉన్నారు.

చలికాలంలో అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

చలికాలంలో ఉష్ణోగ్రతలో మార్పుల కారణంగా అనారోగ్య సమస్యలు తలెత్తె అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ప్రాణిక్ హీలింగ్ వైద్యురాలు ఎం.వరలక్ష్మి అన్నారు. రమణయ్యపేట ఎన్‌టిఆర్ నగర్లో వరలక్ష్మి సౌజన్యంతో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చలికాలంలో ఆస్తమా సమస్యలు పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ కాలంలో పచ్చదనాన్ని ఇచ్చే ఉన్ని దుస్తులు ధరించాలని అన్నారు. చలిలో తిరగరాదని, రాత్రివేళ తేలికపాటి ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ఆధ్యాత్మికవేత్త రవిశంకర్ పట్నాయక్ మాట్లాడుతూ కాలానికి అనుగుణంగా వేసవికాలంలో పాదరక్షలు, వర్షాకాలంలో గొడుగులు, శీతాకాలంలో దుప్పట్లు సమకూరుస్తున్న నారాయణ సేవ అధ్యక్షురాలైన వరలక్ష్మి సేవా తత్పరత అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, సూర్య, ఉష ,రాజా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై ఎనర్జీ అసిస్టెంట్ల వినతి

ప్రజాశక్తి-పెరవలి

మండలంలో గ్రామ సచివాలయంలో ఎనర్జీ అసిస్టెంట్లు తమ సమస్యలపై మంగళవారం ఎంపిడిఒ సింగంశెట్టి రమేష్‌కు వినతిపత్రం అందజేశారు గ్రామ సచివాలయ సిబ్బందితో పాటు తమకు కూడా సమయపాలన పాటించాలని, సెలవులు డ్యూటీ టైమింగ్స్ వర్తింపజేయాలని కోరారు. ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ తమను కట్టు బానిసలులాగా 24 గంటలూ పని చేయించుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎనర్జీ అసిస్టెంట్లు పాల్గొన్నారు

గురుకుల విద్యార్థులకు అస్వస్థత

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం మండలం సమనస బిసి గురుకుల పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు మంగళవారం అస్వస్థత గురయ్యారు. వీరు అమలాపురం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.. వీరిని మంగళవారం రాత్రి జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు జక్కంపూడి కిరణ్, ఎంఎల్‌సి కుడుపూడి సూర్యనారాయణ రావు, టిడిపి నాయకుడు వలవల శివరావు, జనసేన పార్టీ నాయకులు కొప్పుల మానస పరామర్శించారు. విద్యార్థులకు అందుతున్న వైద్య సేవలను హాస్పటల్ సూపరింటెండెంట్ శంకర్రావునీ అడిగి తెలుసుకున్నారు. బయట వారు అందించిన ఆహారం వల్ల పిల్లలు కొద్దిపాటి అనారోగ్యానికి గురయ్యారని శంకర్రావు తెలిపారు. ఆరుగురు విద్యార్థులు వైద్యం అందుతోందని తెలిపారు.

సచివాలయ వ్యవస్థతో నూతన పాలన

ప్రజాశక్తి - కరప

రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి నూతన పరిపాలనకు సిఎం జగన్ శ్రీకారం చుట్టారని జెడ్‌పిటిసి వై.సుబ్బారావు, ఎంపిపి పి.శ్రీలక్ష్మీ సత్తిబాబు అన్నారు. మంగళవారం గురజానపల్లి గ్రామ సచివాలయం వద్ద ఎపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. ఇఒపిఆర్‌డి ఎస్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యదర్శి ఎస్‌కె.నాగేంద్ర కుమార్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చింతా ఈశ్వరరావు, సర్పంచ్ అనుసూరి శ్రీనివాసరావు, పబ్బినీడి పాపారావు, జొన్నలగడ్డ కృష్ణమూర్తి, పబ్బినీడి వీరబాబు, తదతరులు పాల్గొన్నారు.

గుర్రపు డెక్క తొలగించాలని వినతి

ప్రజాశక్తి-తాళ్లపూడి

మండలంలోని బయ్యవరం, తుపాకులగూడెం, రాగోలపల్లి, పోచవరం గ్రామాల్లో పంట కాలువలో గుర్రపు డెక్కను తొలగించాలని పలువురు రైతులు ఎంపిడిఒ రమణకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ పేరుకుపోయిన గుర్రపు డెక్క కారణంగా వర్షపు నీరు బయటకు వెళ్లకపోవడంతో పంట పొలాలు నీట మునిగి తాము తీవ్రంగా నష్టపోయామని చెప్పారు. ఈ నెలలో మరో తుపాను ఉందని హెచ్చరికలు వస్తున్న కారణంగా గుర్రపు డెక్కను తొలగించేలా చర్యలు తీసుకోకపోతే తాను మరింత నష్టపోతామని అన్నారు. వినతిపత్రం

వినతిపత్రం ఇస్తున్న రైతులు

ఇచ్చిన వారిలో అనపర్తి ప్రసాద్, నీరుకొండ రమేష్, దుగ్గిరాల శ్రీను, మాగంటి దొరబాబు, దుగ్గిరాల సుబ్బారావు, గుండుమోగుల రాము, బాదం సత్తిబాబు, ఎలగల వెంకటేష్ తదితర రైతులు ఉన్నారు.

బాలల భవిష్యత్తును తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

నేటి బాలలే రేపటి పౌరులని, దేశ భవిష్యత్తు అంతా వారిపై ఆధారపడి ఉన్నందున వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలని న్యాయవాది రవిశంకర్ పట్నాయక్ అన్నారు. సర్పవరం జంక్షన్‌లో బోటు క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ బాలల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఊహ తెలియని వయసులో తప్పిపోయిన బాలలకు సరైన పర్యవేక్షణ లేకపోతే వారు నేరస్తులుగా, సంఘ విద్రోహశక్తులుగా మారే ప్రమాదం ఉందన్నారు. మత్తు పానీయాలకు అలవాటు పడటం కూడా జరుగుతుందన్నారు. ఆడపిల్లలను వ్యభిచార గృహాల్లోకి తరలించడానికికొందరు వ్యక్తులు పొంచి ఉంటారని అన్నారు. బాలలను పనిలో చేర్చుకున్నా, భిక్షాటన చేయిస్తున్నా 100, 1098కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రాజా తదితరులు పాల్గొన్నారు.

ఉచిత క్యాన్సర్ వైద్య సేవలు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

గుణ్ణం చంద్రమౌళి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో క్యాన్సర్, సాధారణ వ్యాధుల ఉచిత వైద్య శిబిరం ప్రారంభమైంది. స్థానిక పూర్ణ కళ్యాణ మండపంలో రెండు రోజులపాటు జరిగే ఈ వైద్య శిబిరాన్ని మున్సిపల్ మాజీ ఛైర్మన్, సీనియర్ వైద్యులు డాక్టర్ చండలాడ అనంత పద్మనాభం మంగళవారం ప్రారంభించారు. ట్రస్టు అధినేత గుణ్ణం చంద్ర మౌళి అధ్యక్షత వహించారు. హైదరాబాదుకు చెందిన "గ్రేస్ ఫౌండేషన్" సహకారంతో ఒక్కో వాహనంలో రూ. 7 కోట్లు విలువ చేసే అత్యాధునిక వైద్య పరికరాలతో కూడిన రెండు బస్సులను ఏర్పాటు చేశారు. మహిళలు, పురుషులకు వేర్వేరుగా వైద్య పరీక్షలను చేపట్టారు. అన్నిరకాల క్యాన్సర్ బలహీనతలను పరీక్షలు, స్కానింగ్‌ల ద్వారా గుర్తించి వారికి ఎలాంటి చికిత్సలు అవసరమో రోగులకు అవగాహన కల్పించడంతోపాటు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. కేవలం క్యాన్సర్ వ్యాధికి మాత్రమే గాక సాధారణ వ్యాధులు, ఎముకుల వ్యాధులు, గర్భకోశ వ్యాధులకు సంభందించి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన మొదటి

శిబిరంలో పాల్గొన్న మహిళలు

రోజు శిబిరంలో 429 మంది ప్రజలు పాల్గొని వైద్య సేవలను పొందారు. ఈ శిబిరంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, ఉభయ తెలుగు రాష్ట్రాల మున్సిపల్ కౌన్సిలర్ ఛాంబర్ మాజీ ఛైర్మన్ డాక్టర్ గొరకపూడి చిన్నయ్య దొర, మాజీ ఎంపి చిట్టూరి రవీంద్ర, సాన సతీష్, పెద్దాపురం, సామర్లకోట మున్సిపల్ వైస్ ఛైర్మన్‌లు నెక్కంటి సాయి, ఊభా జాన్ మోసెస్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్‌లు గోలి వెంకట అప్పారావు చౌదరి, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తుమ్మల రామస్వామి (బాబు), తదితరులు పాల్గొన్నారు.

భ్రూణ హత్యల నివారణపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - కాకినాడ

ఆడ శిశువు పట్ల వివక్షతతో జరిగే భ్రూణ హత్యలను నివారించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్‌డిఒ ఇట్ల కిషోర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆర్‌డిఒ కార్యాలయంలో వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, లీగల్, స్త్రీ శిశు సంక్షేమం, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి సబ్ డిస్ట్రిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ, డివిజన్ స్థాయి పిసి, పిఎన్‌డిటి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ గర్భస్థ పిండ ఆరోగ్య పర్యవేక్షణకు సంబంధించిన పరీక్షలను లింగ నిర్ధారణకు దుర్వినియోగం కాకుండా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టామన్నారు. అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలు లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్ట రీత్యా నేరమని, డివిజన్ స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాకినాడ డివిజన్ స్థాయిలో గుర్తింపు పొందిన 107 స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలు సక్రమంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ నెల నుంచి గత నవంబర్ నెల వరకు 46 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించామన్నారు.

పాస్‌పోర్టు పడిపోయినది

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం మండలం, బోడపాటివారిపాలెం గ్రామానికి చెందిన అడ్డాల దుర్గబాబు, తండ్రి: అడ్డాల రామారావు పాస్‌పోర్టు పడిపోయినది. పాస్‌పోర్టు నెం. **N4176627**, ది. 29-11-2023వ తేదీన బోడపాటివారిపాలెం నుండి పి.గన్నవరం సెంటర్‌కు జిరాక్స్ కోసం వెళ్తున్న సమయంలో మార్గమధ్యంలో నా పాస్‌పోర్టు పడిపోయినది. దొరికినవారు ఈక్రింద అడ్రస్‌కు అందజేయగలరు.

అడ్డాల దుర్గబాబు
తండ్రి: అడ్డాల రామారావు
బోడపాటివారిపాలెం, పి.గన్నవరం మండలం
సెల్: 6300810658

యానాం వార్తలు

యానాం క్రీడాకారులతో టీం మేనేజర్ కృష్ణమోహన్

బ్యాడ్మింటన్‌కు క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి - యానాం

ఈ నెల 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు విజయవాడలో నిర్వహించనున్న 67వ నేషనల్ స్కూల్ గేమ్స్ బ్యాట్మెంటన్ పోటీలకు యానాం క్రీడాకారులు ఎంపికైనట్లు రాజీవ్ గాంధీ ఇంగ్లీష్ మీడియం వ్యాయామ ఉపాధ్యాయులు ఇండుగుల వెంకట కృష్ణ మోహన్ మంగళవారం తెలిపారు. టీం మేనేజర్‌గా కృష్ణమోహన్ వ్యవహరించనున్నారు. బ్యాట్మెంటన్ అండర్ 19 బాయ్స్, గర్ల్స్ విభాగంలో భయ్యాల కిరణ్, మణికంఠ, ముఖేష్ కుమార్ ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్, ఎడిపిసి కమిడి ప్రభాకర్‌రావు అభినందించారు.

14న నీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - యానాం

స్థానిక కనకాలపేట వాటర్ వర్క్స్ లో నిర్వహణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఈనెల 14న సాయంత్రం పూట కనకాల పేట, ఫిషర్మెన్ పేట, ఆదిఆంధ్ర పేట, గణపతి నగర్, యూకెవి నగర్, భీమ్ నగర్, పెద్దిరెడ్డి గార్డెన్స్, కోన గార్డెన్స్, బైపాస్ రోడ్డు ఏరియాలలో మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ప్రజా పనుల శాఖ అసిస్టెంట్ ఇంజనీరు కాళ్ళ నాగరాజు మంగళవారం ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు నీటిని ముందుగానే నిల్వ చేసుకోవాలని కోరారు. నీటిని వృధా చేయరాదని సూచించారు.

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
E.P. 149/2020 in O.S. 57/2006
Between :
1) Mummidi Satyanarayana
2) Gurrala Nagendra Prasad
...Decree Holders
and
1) **Nidadavolu Sambaraju (Died)**
2) Nidadavolu Venkata Raju,
S/o. (Late) Sambaraju,
Chintavari Street, Perrajupeta, Kakinada.
3) Nidadavolu Suryanarayana Raju,
S/o. (Late) Sambaraju, Green Gardens,
Marripalem, Visakhapatnam.
4) Nidadavolu Rajasekhar,
S/o. (Late) Sambaraju,
Chintavari Street, Perrajupeta, Kakinada.
...Judgement Debtors

పై నెంబరు డిక్రీ అమలు దావాలో మీకు కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ మీరు తీసుకునియుండలేదు. కావున మీ హాజరు నిమిత్తం కోర్టువారు **ది. 24-01-2024వ తేదీ** నాటికి వాయిదా వేసియున్నారు. ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** మీరు స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరయ్యి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపుకొనవచ్చును. లేని ఎడల ఏమీ లేవని మీ పరోక్షమున తీర్మానించెదరు.

అద్దేపల్లి మురళీధర్
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్
ప్రతాప్ నగర్, కాకినాడ.
కాకినాడ.
ది.11-12-2023
సెల్: 9849170270

బహిరంగ ప్రకటన

యిందుమూలముగా యావన్మంది ప్రజానీకానికి తెలియచేయునది ఏమనగా, **నాళం లక్ష్మణరావు,** S/o. అప్పారావు, సీతానగరం, తూ॥గో॥జిల్లా అను నేను ఈ దిగువ షెడ్యూల్ దాఖల ఖాళీ నివేశన స్థలాన్ని దాని ఓనర్ అయిన శ్రీ కనుమూరి లోకేష్ గుప్తా, S/o. గంగరాజు గారి, ద్వారా కొనుగోలు చేయుటకు ఈ ప్రకటన జారీ చేయడమైనది. జనరల్ ప్రజానీకం ఎవరికీ ఏవిధమైన టైటిల్, క్లెయిమ్స్, ఇంటరెస్ట్, అబ్జెక్షన్స్ వగైరా యున్నచో సరైన పత్రములు/ ఆధారములతో క్రింది అడ్రసుకు ఈ ప్రకటన వెలువడిన 5 రోజులు లోపున తెలియజేయగలరు. అట్లు కాని టైటిల్, క్లెయిమ్, ఇంటరెస్ట్, అబ్జెక్షన్స్ వగైరా స్వీకరింపబడవు మరియు ఈ క్రయంకు చెల్లవు.

__క్రియాస్తి షెడ్యూల్:__ తూ॥గో॥జిల్లా, సీతానగరం మండలం, సీతానగరం సబు రి.లో చేరిన రఘుదేవపురం గ్రామం తాలూకు R.S. No. 2/2A, 2/3A, 3/1A పూరా య. 4-80 ట్లులో తూర్పువైపు 124.5 చ॥గ॥లు ఖాళీ స్థలంకు హద్దులు, కొలతలు. **తూర్పు:** 25 అడుగుల వెడల్పు రోడ్డు - 42అ, **దక్షిణం:** కనుమూరి లోకేష్ గుప్తా గారి మిగతా స్థలం - 27 అ. **పడమర:** కనుమూరి లోకేష్ గుప్తా గారి మిగిలిన స్థలం - 41అ. **ఉత్తరం:** 25 అడుగుల వెడల్పు రోడ్డు - 27అ.

సదరు హద్దుల మధ్యస్తమయిన *124.5 చ॥గ॥లు ఖాళీ స్థలం, ఈజుమెంటు, వగైరా హక్కులతో సర్వం సహా.*

ఇట్లు: నాళం లక్ష్మణరావు
S/o. అప్పారావు, వేలంపేట
సీతానగరం - 533287
సెల్: 9490646441

__వేలం ప్రకటన__
మహారాజశ్రీ కొవ్వూరు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
__**E.P. 17/2019**__
__**O.S. 172/2018**__
__DHr/వాది:__ బెజవాడ గోపారావు
__JDr/ ప్రతివాది:__ శ్రీమతి యర్రగొల్ల అంజమ్మ

పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం JDr/ ప్రతివాది తాలూకు యీ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **దివి. 19-12-2023వ సం॥ తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥ 10.30 ని॥లకు** వేలం వేయుదురు. కాబట్టి ఆసక్తి వున్నవారు వేలంలో పాల్గొనవచ్చును.

__వేలపు షెడ్యూలు:__ తూ॥గో॥జిల్లా, అనంతపల్లి సబు రిజిస్ట్రీలో చేరిన దేవరపల్లి మండలం, యాదవోలు గ్రామ రెవెన్యూలో చేరిన JDr తాలూకు ఆర్.ఎస్. నెం. 242/2లో పూరా య. 7-27 ట్లలో పడమర వైపు య. 3-00 ట్లు జిరాయితీ భూమికి హద్దులు.
తూర్పు: యర్రగొల్ల పిచ్చయ్య భూమి.
దక్షిణం: ముమ్మిడి వరలక్ష్మి వగైరా భూమి.
పడమర: బెజవాడ అనంతలక్ష్మి భూమి.
ఉత్తరం: ముమ్మిడి ధర్మరాజు వగైరాల భూమి.

యీ హద్దుల మధ్య య. 3-00 ట్లు భూమి యావత్తు యీజుమెంటు హక్కులతో సహా వేలం వేయబడును.
__DHr వాల్యూ: రూ. 3,00,000/-__
__అమీనా వాల్యూ: రూ. 6,00,000/-__
__వేలం తేది: 19-12-2023__

ఎన్.బి.క్రాంతిధర్
అడ్వకేట్, కొవ్వూరు
కొవ్వూరు
09-12-23
సెల్: 9573734969